# భారత్‌లో బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌లు

**న్యూఢిల్లీ:** దేశీయంగా బిట్‌కాయిన్, ఎథీరియం వంటి క్రిప్టో కరెన్సీల ఫ్యూచర్స్ ఈటీఎఫ్‌లు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. గుజరాత్‌లోని ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (గిఫ్ట్ సిటీ)లో వీటిని తొలిసారిగా ఆవిష్కరించడంపై కసరత్తు జరుగుతోంది. ఇందుకోసం టోరస్ క్లింగ్ బ్లాక్‌చెయిన్ ఐఎఫ్ఎస్‌సీ, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) అంతర్జాతీయ




విభాగం ఇండియా ఐఎన్ఎక్స్ చేతులు కలిపాయి. ఈ ఆర్థిక సంవత్సరం ఆఖరు నాటికి ఈటీఎఫ్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఇరు సంస్థలు ఒక పత్రికా ప్రకటనలో తెలిపాయి. ఈటీఎఫ్‌లు, డిస్కౌంట్ సర్టిఫికెట్ల ద్వారా బ్లాక్‌చెయిన్ ఆధారిత సాధనాల్లో ఇన్వెస్ట్ చేసే కస్టమర్లతో తొలి రెండేళ్లలో 1 బిలియన్ డాలర్ల ఏయూఎం (నిర్వహణలోని అసెట్స్ పరిమాణం) సాధించాలని నిర్దేశించుకున్నట్లు టోరస్ క్లింగ్ బ్లాక్ చెయిన్ ఐఎఫ్ఎస్‌సీ సీఈవో కృష్ణ మోహన్ మీనవల్లి తెలిపారు.

# బిట్‌కాయిన్ ఫ్యూచర్స్‌లో ట్రేడింగ్

## ఇండియా ఐఎన్ఎక్స్‌తో టోరస్ క్లింగ్ ఒప్పందం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): బీఎస్ఈకి చెందిన తొలి ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజీ 'ఇండియా ఐఎన్ఎక్స్'తో టోరస్ క్లింగ్ బ్లాక్‌చెయిన్ ఐఎఫ్ఎస్‌సీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌కు చెందిన క్లింగ్ ట్రేడింగ్ ఇండియా, కాస్మియా ఫైనాన్షియల్ హోల్డింగ్స్ (సీఎఫ్‌హెచ్) సంయుక్తంగా టోరస్ క్లింగ్‌ను ఏర్పాటు చేశాయి. ఇండియా ఐఎన్ఎక్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగా దేశీయంగా తొలిసారిగా బిట్‌కాయిన్, ఎథరియమ్ ఫ్యూచర్స్, ఈటీఎఫ్ ట్రేడింగ్‌ను టోరస్ క్లింగ్ ప్రారంభించనుంది. అమెరికాకు వెలుపల తొలి క్రిప్టో ఆధారిత ఈటీఎఫ్ ఫ్యూచర్స్ ఇదేనని కంపెనీ పేర్కొంది. రెగ్యులేటరీ అనుమతులకు అనుగుణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఈటీఎఫ్‌ను ప్రారంభించనున్నామని టోరస్ క్లింగ్ బ్లాక్‌చెయిన్ ఐఎఫ్ఎస్‌సీ సీఈఓ కృష్ణ మోహన్ మీనవల్లి తెలిపారు. మొదటి రెండేళ్లలో 100 కోట్ల డాలర్ల ఏయూఎం లక్ష్యాన్ని సాధించాలని భావిస్తున్నామని చెప్పారు.

# భారత్‌లో తొలి బిట్‌కాయిన్ ఈటీఎఫ్

**న్యూఢిల్లీ** : సామ్ ఘోష్ ప్రమోటర్‌గా ఉన్న కాస్మియా ఫైనాన్సియల్ హోల్డింగ్స్(సీఎఫ్‌హెచ్), క్లింగ్ ట్రేడింగ్ ఇండియా మధ్య జాయింట్ వెంచర్‌గా ఉన్న టోరస్ క్లింగ్ బ్లాక్‌చెయిన్ భారత్‌లో తొలి బిట్‌కాయిన్, ఈథేరియం ఫ్యూచర్స్ ఈటీఎఫ్‌ను ప్రారంభించనుంది. ఇందుకోసం ఇండియా ఐఎన్ఎక్స్‌తో ఎంవోయూపై టోరస్ క్లింగ్ బ్లాక్‌చెయిన్ సంతకం చేసింది. మెటావర్స్ యూఎస్ లిస్టెడ్ లార్జ్ క్యాప్ డిస్కౌంట్ సర్టిఫికెట్లను ఆఫర్ చేయనుంది. కాగా యూఎస్ వెలుపల బిట్‌కాయిన్, ఈథెరియం ఫ్యూచర్స్ ఈటీఎఫ్ తొలి క్రిప్టో ఫ్యూచర్ ఈటీఎఫ్‌గా నిలవనుంది. యూఎస్, యూరప్ మార్కెట్లలో మెటావర్స్ లార్జ్ క్యాప్ స్టాక్స్‌ను ట్రాక్ చేసే తొలి ఆసియా సర్టిఫికెట్ కానుంది. సాండ్‌బాక్స్ ఐఎఫ్ఎస్‌సీప కింద ఈటీఎఫ్ ఫ్యూచర్స్‌ను ఆవిష్కరించనున్నారు.

# క్రిప్టో ఫ్యూచర్స్ ఈటీఎఫ్

సిటీబ్యూరో, జనవరి 13 (నమస్తే తెలంగాణ): బీఎస్ఈకి చెందిన ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజ్ ఇండియా ఐఎన్ఎక్స్.. దేశంలో తొలి క్రిప్టోకరెన్సీ ఫ్యూచర్స్ ఈటీఎఫ్‌ను ప్రారంభించనున్నది. ఇందుకోసం ఇండియా ఐఎన్ఎక్స్‌తో ఒక అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు టోరస్ క్లింగ్ బ్లాక్‌చైన్ ఐఎఫ్ఎస్‌సీ గురువారం తెలిపింది. తాము డిజిటల్ ఆధారిత ప్రొడక్ట్‌లను ప్రవేశ పెట్టాలన్న ఆసక్తితో ఉన్నామని సంస్థ సీఈవో బాలసుబ్రమణియమ్ చెప్పారు.